## 5

# జారత్వమును తప్పించుట ఎలా

## (మత్తయి 5:27-32)

యూదులు ఏవిధంగా జీవించుటకు బోధింపబడ్డారు మరియు వారు ఎలా జీవిస్తున్నారు అన్న విషయంలోని వ్యత్యాసాన్ని గురించి యేసు ప్రభువు అనేక సంగతులు తెలియజేశారు – "నరహత్య చేయకూడదు" (మత్తయి 5:21; నిర్గమకాండము 20:13ను చూడు) అన్న ఆరవ ఆజ్ఞను వారు ఎరిగియుండగా, యిటువంటి హత్యకు దారి తీసే దుష్ట ఆలోచనలు కూడ తప్పని ఆయన హెచ్చరించారు – పాపపు క్రియ వెనుక ఉన్న పాప ఆలోచన మధ్యగల వ్యత్యాసమును గుర్తించుటకు యేసు అనుసరించిన ఉదహరణను ఈ పాఠములో చూద్దాం.

"వ్యభిచరింపవద్దు" (నిర్గమకాండము 20:14; మత్తయి 5:27) అన్న ఏడవ ఆజ్ఞతో మన వాక్యభాగం మొదలవుతుంది. శారీరక వ్యభిచారాన్ని దేవుడు నిషేధించాడని యూదులు అర్థం చేసుకున్నారు. కాని, మానసిక వ్యభిచారం మరియు చట్టబద్ధ వ్యభిచారం రెండూ కూడ పాపమేనని యేసు వారికి తెలియజేస్తున్నారు. "జారత్వమును తప్పించుట ఎలా" అని ఈ పాఠముకు శీర్షికను పెట్టాను.

### మీ హృదయాన్ని కాపాడుకొనండి (5:27–30)

**మీ ఆలోచనలయందు జాగ్రత్త (27, 28 వచనాలు)!**

జారత్వము నుండి తప్పించుకొనుటకు మొదటగా మీరు మీ హృదయాన్ని కాపాడుకొనండి. వ్యభిచారము చేయవద్దని చెప్పిన మాట మీరు విన్నారు గదా! (27 వచనం) అంటూ ఈ వాక్యభాగాన్ని ప్రభువు ఆరంభిస్తున్నారు. ఆయన యిక్కడ ఏడవ ఆజ్ఞ గురించి మాట్లాడుతున్నారు. "వ్యభిచరించుట" అను మాట *moichos* అన్న గ్రీకు పదంనుండి వచ్చింది. "వేరొకరి భార్యతో అక్రమ లైంగిక సంబంధం కలిగియున్నవారిని"[1] యిది సూచిస్తుంది. తరవాత భాగంలో లైంగిక పాపమును సూచించుటకు మరింత కఠినమైన పదం వాడబడింది (*porneia)* దేవుడు వివాహ బంధం ద్వారా జతచేసిన యిద్దరు గాక ఇతర లైంగిక సంబంధం గలవారినందరిని నైతిక పాపముగా ఏడవ ఆజ్ఞ చూపిస్తుంది.[2]

ప్రాథమికంగా వివాహబంధాన్నికాపాడుటకు ఏడవ ఆజ్ఞ ఇయ్యబడింది. దీనిని మీరినట్టయితే, కఠినమైన శిక్ష ఉంటుంది (లేవీయకాండము 20:10; ద్వితీయోపదేశకాండము 22:22–27ను చూడు). వ్యభిచారమును జరిగించుట మాత్రమే తప్పు అని యూద మత నాయకులు బోధించడమే సమస్యను సృష్టించింది. పొరుగువాని భార్యను ఆశింపకూడదు (నిర్గమకాండము 20:17) అన్న పదవ ఆజ్ఞ కూడ వ్యభిచారానికి ముందుండే దుష్ట ఆలోచనను ఖండిస్తుంది, కాని, అక్రమ లైంగిక సంబంధ ఆలోచనలను గురించి మాత్రం యూద మతనాయకులు అంతగా బోధించేవారు కారు.

వ్యభిచార సంబంధ ఆలోచనలు కూడ వ్యభిచారం వలెనే పాపము అని యేసు

చెప్పారు:[3] “నేను[4] మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమునందు ఆమెతో వ్యభిచారము చేసిన వాడగును” (మత్తయి 5:28). పురుషుని విషయములో చెప్పబడిన ఈ వాక్యం స్త్రీ విషయంలో కూడ వర్తిస్తుంది.[5] ఒక పురుషుని మోహపు చూపుతో చూచే ప్రతి స్త్రీ కూడ అప్పుడే తన హృదయమందు అతడితో వ్యభిచారం చేసినదవుతుంది. దీనినిబట్టి, మన హృదయాలోచనలను బట్టి మన కార్యాలు ఉంటాయని అర్థమవుతుంది (మత్తయి 15:19 చూడు). తరుచుగా చెప్పబడిన ఒక సూక్తి యిలా చెబుతుంది,

> ఒక ఆలోచనను విత్తితే, ఒక కార్యమును మీరు కోస్తారు,
> ఒక కార్యాన్ని విత్తితే, ఒక అలవాటును కోస్తారు,
> ఒక అలవాటును విత్తితే, ఒక వ్యక్తిత్వాన్ని కోస్తారు,
> ఒక వ్యక్తిత్వం మీ గమనాన్ని నిర్దేశిస్తుంది.[6]

మీ పనులను మీ అదుపులో ఉంచుకోవాలనుకుంటే, మొదట మీ ఆలోచనలను అదుపులో పెట్టుకోవాలి.

రెండు విషయాలను మీ ముందుంచాలనుకుంటున్నాను. మొదటిగా మన యెదుటనున్న పురుషుని గాని, స్త్రీనిగాని చూడవద్దని యేసు ప్రభువు మనలను ఆజ్ఞాపించలేదు. పరిసయ్యులలో కఠిన నియమములను పాటించేవారిని “రక్తమొచ్చే పరిసయ్యులుగా”[7] పిలుస్తారు. ఎందుకంటె వారు దారిలో నడిచేటప్పుడు స్త్రీలను చూడకుండా యుండాలని, తలదించుకుని నేలను చూస్తూ నడిచేవారు. దాని ఫలితంగా, సాధారణంగానే, చెట్లను, గోడను, కర్రలను గుద్దుకునేవారు – ఫలితంగా, తమ తలలు నెత్తురు కారడం జరుగుతుంది. తమ తలలు రక్త మోడేవి యేసు మననుండి రక్తమోడే తలలను కోరడం లేదు. “ఒక స్త్రీని చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును” అని యేసు చెప్పలేదు. గాని, “ఒక స్త్రీని *మోహపు చూపుతో* చూచు[8] ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును” అని ఆయన చెప్తున్నారు. ఒకసారి ఒక బోధకుడు యిలా చెప్పారు, “ఒక పువ్వును దాని అందాన్ని చూడడం, దాన్ని అభిమానించడం తప్పుకాదు గాని, ఆ పువ్వు మిమ్ములను శోధనకు, *కలవరపాటుకు* గురిచేస్తుంటే, *వెంటనే* దానినుండి తప్పుకోండి.” “మనకందరకు చూపుకు మరియు మోహపు చూపుకు గల తేడా తెలుసు”[9] అని జాన్ ఆర్. డబ్ల్యూ. స్టాట్ వ్రాస్తున్నారు, ఆయన చెప్పింది నిజమే.

యిక రెండవ విషయం, ఒక వ్యక్తి తన సొంత భార్యను లేదా భర్తను గురించి కోరిక కలిగియుండుటను గురించి యేసు ఈ మాటలను చెప్పడం లేదు. వారికున్న కోరిక దేవుడిచ్చినదే, మరియు వివాహబంధాన్ని పటిష్టం చేయుటకు యిది యియ్యబడింది (ఆదికాండము 2:24; మత్తయి 19:6 చూడు). అలాగే మానవ సంతానాన్ని విస్తరింపచేయుటకు యిది యియ్యబడింది (ఆదికాండము 1:27, 28 చూడు). “మోహం” (lust) అనే మాట *epithumia* అను గ్రీకు పదంనుండి వచ్చింది. దీనికి “బలమైన కోరిక” అని అర్థము. యిది మంచిగానే తోస్తున్నా, సాధారణంగా దీనిని “చెడు భావముతో”[10] వాడుతాము. ఒక వ్యక్తి తన స్వంత భార్యను లేదా స్వంత భర్తను గాక వేరొకరిని మోహపు చూపుతో చూడడం గురించి యేసు యిక్కడ మాట్లాడుతున్నారు.

"యిది చాలా కష్టం. మోహపు ఆలోచనలు మనసులో కలుగుతూ ఉంటాయి. వాటిని అదుపులో పెట్టడం కష్టం" అని ఒకరు అనవచ్చు. యిది ఒక సవాలు వంటిదని నేనూ ఒప్పుకుంటున్నాను. యేసు ప్రభువు దినాల్లోకన్నా యిప్పటి రోజుల్లో యిది కొంచెం కష్టమే. ఆధునిక నాగరిక ప్రపంచంలో శోధనకు గురిచేసే ప్రకటనలు, మీడియా, అనైతిక సమాజంలో నివసిస్తున్న మనకు కొంచెం కష్టమే.[11] క్రైస్తవ విలువలను మీడియా కొంతవరకు పక్కనబెడితే. యింటర్‌నెట్‌లో అశ్లీల దృశ్యాలు పూర్తిగా పక్కదోవ పట్టిస్తున్నాయి. యిటువంటి పరిస్థితులలో తమ హృదయాన్ని కాపాడుకొనడం కోసం ఎంతో కష్టపడాలి. కాని మనము యేసు ప్రభువును హృదయపూర్వకంగా వెంబడిస్తుంటే యిది సాధ్యమే. ఒకవేళ మీకు చెడు ఆలోచనలు మీ హృదయంలోకి వస్తుంటే, వాటితో సహ జీవనం చేయకండి. మనస్సును వేరే విషయాలవైపు మళ్ళించండి (ఫిలిప్పీయులకు 4:8 చూడు), యితర పనులతో మిమ్మల్ని మీరు తీరిక లేకుండా చేసుకోండి.

**అత్యవసరమగు శస్త్ర చికిత్స మనకు అవసరం (29, 30 వచనాలు)**

దీని గురించి యితరత్రా సూచనలు యింక ఉన్నాగాని, యేసు ప్రభువు యిచ్చిన సలహాను చూద్దాం. 29, 30 వచనాల్లో సంచలనాత్మక పరిష్కారాన్ని ఆయన యిస్తున్నారు:

> నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పరచిన యెడల దాని పెరికి నీ యొద్దనుండి పారవేయుము. నీ దేహమంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా! నీ కుడిచెయ్యి నిన్ను అభ్యంతర పరచినయెడల దాని నరికి నీ యొద్దనుండి పారవేయుము. నీ దేహమంతయు నరకములో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోనకరము గదా.

యేసు ప్రభువుకు నచ్చే వాక్యాలలో యిది ఒకటి. మత్తయి 18:8, 9లో యిటువంటి వాక్య భాగాన్ని మనం చూస్తాం. కన్నుకు, మోహపు చూపుకు సంబంధం ఉంది కాబట్టి యేసు యిక్కడ కన్నును వాడివుంటారు. యోహాను దీని "నేత్రాశగా" వ్రాస్తున్నారు (1 యోహాను 2:16). ఆలోచనలు తరువాతే జరిగే కార్యమును బట్టి యేసు ప్రభువు చెయ్యి గురించి సంబోధించియుంటారు.

"అభ్యంతర పరచడం" అను మాట క్రియాపదమైన *skandalon* అను పదంనుండి వచ్చింది. "ఉచ్చులో పడవేయుటకు ఎర అతికించబడిన భాగమును" యిది సూచిస్తుంది. యిది ఉచ్చును సూచిస్తుంది.[12] ఒకవేళ మీ కుడికన్ను లేదా కుడి చెయ్యి మానసిక వ్యభిచారమునకు పట్టు బడ్డ ఉచ్చులో మీరు పడుటకు కారణమయితే, దాన్నినుండి మీరు దూరంగా ఉండాలని ప్రభువు తెలియజేస్తున్నారు.

ఇది అనేక సందేహాలకు దారి తీస్తుంది. అందులో ఒకటి – "యేసు ప్రభువు ఎందుకని *కుడి* చెయ్యి మరియు *కుడి* కన్నును ఉదహరించారు?" ఎక్కువమంది కుడి చేతినే అన్ని పనులకు ఉపయోగిస్తారు కాబట్టి ప్రభువు కుడి చేతినే ప్రస్తావించారు. మనలో అనేకమందికి కుడి చేతి నైపుణ్యం ఉంటుంది. యిది లేకపోతే ఎంతో కోల్పోతాం. (నేను ఎక్కువగా కుడి చేతితోనే వ్రాస్తుంటాను. ఎడమ చేతితో వ్రాయడం నేర్చుకోవడం చాలా కష్టం.) "కుడి చెయ్యి" అనేది ఘనమైన స్థానాన్ని గురించి తెలియజేస్తుంది (మార్కు 16:19; అపొస్తలుల కార్యములు

2:33; కొలొస్సయులకు 3:1 చూడు).[13] కుడికన్ను సంగతేంటి? యిది కూడ కుడి చెయ్యి వంటిదే. కుడికన్నును మూసికొని యుండండి, మీరు కుడి చేతితో చేయదగ్గ పనులను త్వరగా చేయలేరు. మీ పని మందగిస్తుంది. కుడి చేతిని, కుడి కన్నును తీసివేయడం ద్వారా ఒక వ్యక్తి జీవితంలో పనులు సరిగా చేయలేడు.

మరో ముఖ్యమైన ప్రశ్నను గమనిద్దాం: కుడి కన్నును పెరికివేయమని లేదా కుడిచేతిని నరికివేయమని ప్రభువు చెప్పడంలో ఆయనకుగల ఉద్దేశం ఏమిటి? దాని అసలు అర్థం ఏమిటి? కొంతమంది ఆది క్రైస్తవులు, మోహపు చూపు, ఆలోచనలనుండి తప్పించుకొడానికి, ప్రభువు మాటలను అక్షరార్థంగా చేసుకుని తమ కుడి కన్నులను అలాగే కుడి చేతులను తీసివేయించుకున్నారని చరిత్ర మనకు తెలియజేస్తుంది. యేసు యొక్క బోధనలను శక్తిహీనంగా చేయకుండా, వాటిని పరిశీలిద్దాం. ఈ మాటలను అక్షరార్థముగా తీసుకొనకుండా యుండుటకు మనకు మూడు కారణాలు కనబడుతున్నాయి:

- అక్షరార్థ వ్యాఖ్యానం అంతగా *ప్రభావితమైనది కాదు.*[14] ఒక చేతినో లేక కన్నునో తీసివేసినంత మాత్రాన హృదయంలోని వాంఛ తొలగిపోదు.
- యిక్కడ అక్షరార్థ వ్యాఖ్యానం అతార్కికమైనది. ఒకవేళ వ్యక్తి చేతిని, కన్నును తీసివేస్తే, మరో చెయ్యి, మరో కన్ను ఉంటుంది. వాటితో అతడు మోహపు చూపులు, మోహపు కార్యాలు చేయగలడు.
- అక్షరార్థ వ్యాఖ్యానం *అసంబద్ధమైనది.* దేహము పరిశుద్ధాత్మునికి ఆలయం కాబట్టి దీనిని మనం పరిశుద్ధముగా ఉంచుకోవాలి. కాపాడుకోవాలి అన్న క్రొత్త నిబంధనకు యిది విరుద్ధంగా ఉంది (1 కొరింథీయులకు 3:16, 17; 6:19, 20).

యిక్కడ ప్రభువు చెప్పిన మాటలు అక్షరార్థముగా తీసుకొనవలసిన అవసరం లేదు. అలాగని వాటిని తేలిగ్గా తీసుకోకూడదు. యిక్కడ ప్రభువు చెప్పిన ఉదాహరణ ప్రాముఖ్య వైద్య సూత్రమునుండి తీయబడింది. శరీరంలో ఒక భాగంలో వచ్చిన వ్రణమును తొలిగించుట ద్వారా శరీరము మొత్తమును ప్రాణాపాయంనుండి రక్షించవచ్చు. ఈ రోజుకి కూడ ఈ సూత్రము వాడుకలో ఉంది. పాతకాలంలో శరీరంలో ఏదైనా ఒక భాగంలో తీవ్రమైన వ్రణం లేదా పుండు వస్తే, మిగతా శరీరమునకు అపాయం తప్పించుటకు అ భాగమును తొలగించేవారు.[15] ఒకవేళ ఆ పుండు తొలగించబడకపోతే, అది శరీరమంతా విస్తరించి మరణమునకు దారితీస్తుంది. అందుకనే, మీ జీవితంలో ఏదైనా విషయం మీరు మానసిక జారత్వమునకు పాల్పడుటకు నడిపిస్తే, మీకు ఖచ్చితంగా ఆత్మీయ శస్త్రచికిత్స అవసరము. కాబట్టి అందుకని మీ జీవితంనుండి దానిని తొలగించివేయండి. స్టాట్ యిలా వ్రాస్తున్నాడు,

> మీకు అభ్యంతరం కలిగించే కళ్ళు (లేదా) చేతులను తొలగించడం అన్నది యేసు ప్రభువు వాడిన ఉపమానలంకారం. ఆయన మననుండి భౌతిక మార్పును గాక మనలోని చెడు నైతిక తగ్గింపును కోరుకుంటున్నాడు. ఆయన మననుండి అవయవ నష్టాన్ని కోరుకోవడం లేదు. పరిశుద్ధతకు అవయవ నష్టం గాక, తగ్గింపు స్వభావమే మార్గమని ఆయన బోధిస్తున్నాడు. ...[16]

"మారణం" "మరణమునకు దారి తీయుటను" సూచిస్తుంది. KJV బైబిలు ప్రకారం, "మీరు, శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల చావవలసినవారైయుందురు గాని ఆత్మ చేత శారీర క్రియలను చంపినయెడల జీవించెదరు" (రోమీయులకు 8:13) అని పౌలు తెలియజేస్తున్నాడు. NASB బైబిలులో యిదే మాట, "మరణమునకు దారి తీయువారైయుందురు" అని ఉంది.[17] చెడు ఆలోచనలు కలిగించు ప్రతిదానిని మనము "చంపివేయాలి."

"ఆ తొలగించుకొనవలసినది నాకు విలువైనదైతే?" అని మీరు అడుగవచ్చు. యేసు ప్రభువు కాలంలో అలాగే యిప్పుడు కూడాను కుడి కన్ను మరి కుడి చెయ్యి ప్రాథాన్యమైనవిగా ఎంచబడ్డాయి. ఒకవేళ కుడికన్ను. కుడి చెయ్యి కంటే ప్రాముఖ్యమైనది మీ హృదయంలో చెడు ఆలోచనలు రావడానికి కారణం అవుతుంటే, వాటినుండి తప్పుకోండి.

ఇది మరో ప్రశ్నకు దారితీస్తుంది: "మీరు మాట్లాడుతున్న ఆ ఖచ్చితమైన వస్తువు లేదా విషయం ఏమిటి?" అని మీరు అడుగవచ్చు. నేను సాధారణంగానే మిమ్ములను అభ్యంతరపరిచే విషయాల గురించి చెప్పాను కాబట్టి దీనికి సమాధానం నేను చెప్పలేను. "*నీ* కుడి కన్ను *నిన్ను* అభ్యంతరపరచిన యెడల దాని పెరికీ *నీ* యొద్ద నుండి పారవేయుము; ... *నీ* కుడి చెయ్యి *నిన్ను* అభ్యంతర పరచిన యెడల దాని నరికి *నీ* యొద్దనుండి పారవేయుము" అని యేసు చెప్పారు. *మిమ్ములను* అభ్యంతర పరిచేది ఏది? *మీలో* చెడు ఆలోచనలు కలిగించేది ఏది? ఇది కొన్ని పుస్తకాలు కావచ్చు లేదా వార పత్రికలు కావచ్చు.[18] ఇది కొన్ని రకాల టి. వి. కార్యక్రమాలు లేదా సినిమాలు కావచ్చు లేదా యింటర్‌నెట్ కావచ్చు. మీ స్నేహితులు లేదా మీతో ఉండే మీ సన్నిహితులు దీనికి కారణం కావచ్చు (1 కొరింథీయులకు 15:33 చూడు). అది ఏమైనా గాని, దానిని మీ యొద్దనుండి తీసివేసి దూరంగా ఉండమని యేసు బోధిస్తున్నారు.

మరో సందర్భంలో, యేసు చెప్పిన బోధనలు విన్న ఆయన శిష్యులు, "యిది కఠినమైన మాట, యిది ఎవడు వినగలడని" ప్రభువుతో అన్నారు (యోహాను 6:60). తమ జీవితంలో మోహపు ఆలోచనలు, కోరికలను కలిగించే విషయాలను తమ జీవితంలోనుండి తప్పని సరిగా తొలగించవలసిందేనన్న మాట "కఠినమైన మాట." "మీకు ఏది ప్రాముఖ్యం? కుడి కన్ను మరియు కుడి చెయ్యి పోగొట్టుకోవడమా లేక పరలోకం వెళ్ళడమా? ఏది ముఖ్యం?" అని మత్తయి 5:29లో యేసు ప్రభువు ప్రశ్నిస్తున్నారు. "నీ దేహమంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరము గదా!" అని ఆయన అంటున్నారు. ప్రభువు యిదే మాటను రెండు మార్లు చెప్పారు కాబట్టి దీనిని మనం నిర్లక్ష్యం చేయకూడదు. నేను నరకానికి వెళ్ళకూడదు. అక్కడకు వెళ్ళకుండా ఉండడానికి నేను ఏదయినా చేస్తాను. మీరు కూడ యిలాగే భావిస్తున్నారా? మీరు నరకమునకు వెళ్ళకూడదు. పరలోకానికి యెలాగైనా వెళ్ళాలి అని మీరు భావిస్తే మీరు దేన్నయినా త్యాగం చేయాలి.

మన ఆలోచనలు పరిశుద్ధంగా ఉంచుకొనుటకు మొదటిగా మనం ఏంచేయగలమో చూద్దాం. మనం అందరం కూడ క్రీస్తునకు కలిగిన మనస్సునే మనం కలిగియుండాలి (ఫిలిప్పీయులకు 2:2; 4:8 చూడండి) అని పౌలు మనలను సవాలు చేస్తున్నాడు. అలాగే మనకు దేవుని సహాయం కూడ అవసరం. "దేవుని ఆత్మ" చేత శారీర క్రియలను మనం చంపివేయగలం (రోమీయులకు 8:13). *దేవుని* సహాయంతో, మనం పాపమును తొలగించుకొనగలం. దీనిని

పక్కన పెట్టాలని గాక. దీనిని తొలగించాలని యేసు చెప్పారు.[19]

### మీ వివాహ బంధాన్ని కాపాడుకొనండి (5:31, 32)

జారత్వమునుండి తప్పించుకొనుటకు ఉన్న మరియొక మార్గము, మీ వివాహబంధాన్ని కాపాడుకొనడం. మానసిక వ్యభిచారం గురించి చర్చించిన తరువాత ప్రభువు 31 మరియు 32 వచనాల్లో "చట్టబద్ధ వ్యభిచారంగా" పిలువబడుచున్న విషయాలను గురించి ఆయన చర్చిస్తున్నారు. ఈ రెండు వచనాలు దీనిలో భాగం కాక ప్రత్యేకమైనవని కొంతమంది భావిస్తుంటారు. కాని ఈ వచనాలు కూడ వ్యభిచారం గురించి యేసు ప్రభువు యొక్క బోధనలోనివే కాబట్టి వీటిని కూడ యిందులోని భాగంగా మనం భావిద్దాం.[20]

ఈ వాక్య భాగాన్ని కొంత భయంతో నేను అధ్యయనం చేశాను. మొదటిగా ఈ వచనాలు ఎంతో వివాదాస్పదమైనవి. రెండవదిగా, యిక్కడ చర్చించబడిన విషయం ఎంతో సున్నితమైంది. నేను ఎవ్వరినీ బాధపెట్టుటకు ఈ మాటలు చెప్పుటలేదు గాని, "దేవుని సంకల్పమంతయు మీకు తెలుపకుండ" నేనేమైనా దాచినట్టయితే (అపొస్తలుల కార్యములు 20:27) దేవుని పక్షాన ఆయన మాటలు మీకు తెలుపడంలో నా పనిని నిజాయితిగా జరిగించలేను.

#### ఏమి చెప్పబడింది (31 వచనం)

ఇంతకు ముందు చెప్పబడిన విషయం గురించి యేసు ప్రభువు యిక్కడ ప్రస్తావిస్తున్నారు: "తన భార్యను విడనాడువాడు ఆమెకు పరిత్యాగ పత్రిక యివ్వవలెనని చెప్పబడియున్నది గదా" (మత్తయి 5:31). ఇది పాత నిబంధనలో ఎక్కడాకూడ ప్రత్యేకంగా చెప్పబడలేదు. కాని పాత నిబంధనలో ద్వితీయోపదేశకాండము 24:1-4 వాక్య భాగంలో చెప్పబడిన వాక్య సారాంశం ఇది యేసు ప్రభువున్న కాలంలో యూదులు దీనిని తమ యిష్టానుసారంగా మలుచుకున్నారు. ఒక వ్యక్తి తన భార్యనుండి వేరుపడాలి అనుకుంటే, అతడు చేయవలసింది ఒక్కటే, పరిత్యాగ పత్రిక యిచ్చి ఆమెను పంపివేయడమే. కాని ద్వీతియోపపదేశకాండము 24:1-4లో చెప్పబడిన వాక్య సారాంశం యిది కాదు. దీనిని గమనించండి:

> "ఒక స్త్రీని పరిగ్రహించి ఆమెను పెండ్లిచేసుకొనిన తరువాత ఆమెయందు మానభంగ సూచన ఏదో ఒకటి అతనికి కనబడినందున ఆమెమీద అతనికి యిష్టము తప్పిన యెడల, అతడు ఆమెకు పరిత్యాగ పత్రము వ్రాయించి ఆమె చేతికిచ్చి తన యింటినుండి ఆమెను పంపివేయవలెను. ఆమె అతని యింటినుండి వెళ్ళిన తరువాత ఆమె వేరొక పురుషుని పెండ్లి చేసుకొనవచ్చును.[21] ఆ రెండవ పురుషుడు ఆమెను ఒల్లక ఆమెకు పరిత్యాగ పత్రము వ్రాయించి ఆమె చేతికిచ్చి తన యింటనుండి ఆమెను పెండ్లి చేసుకొనిన పిమ్మట ఆ రెండవ పురుషుడు చనిపోయిన యెడలనేమి ఆమెను పంపివేసిన ఆమె మొదటి పెనిమిటి ఆమెను పెండ్లి చేసికొనుటకై ఆమెను మరల చేపట్టకూడదు. ఏలయనగా ఆమె తన్ను అపవిత్రపరుచుకొనెను, అది యెహోవా సన్నిధికి హేయము గనుక నీ దేవుడైన యెహోవా నీకు స్వాస్థ్యముగా యిచ్చుచున్న దేశమునకు పాపము కలగకుండునట్లు మీరు అలాగు చేయకూడదు. ..."

ఈ నాలుగు వచనాలు కూడ ఒకే వాక్యమన్న విషయాన్ని గమనించండి. పరిత్యాగ

పత్రిక గురించి రెండుసార్లు ప్రస్తావించినా, యిది ప్రాథమిక ఉద్దేశానికి అనుగుణమైనది. ఈ వాక్య భాగంలోని ముఖ్యమైన వాక్యము 4వ వచనం చివరిలో చెప్పబడింది. ఒక వ్యక్తి తన భార్యనువిడిచి పెట్టిన తరువాత ఆమెను తరువాత మరలా వివాహ చేసుకొనుట అనుమతించబడదన్న విషయం నొక్కి చెప్పబడింది.

ద్వితీయోపదేశకాండము 24:1-4 వాక్యభాగం విడాకులకు ప్రోత్సహించుటకు యియ్యబడిందా? ఒక వ్యక్తి సులభంగా విడాకులు పొందడానికి యిది వీలు కల్పిస్తుందా? లేదు. యూదులు, వారి హృదయ కాఠిన్యమును బట్టి యిట్టి చట్టమును ఉపయోగించవచ్చును అని, దేవుడు తాత్కాలికముగా దీనిని అనుమతించారని ప్రభువు తెలియజేస్తున్నారు (మత్తయి 19:8). లారీ కాల్విన్ యిలా వ్రాస్తున్నారు,

> పాత నిబంధన కాలంలో, యూదులు కట్నం ఆశించి స్త్రీని పెండ్లి చేసుకుని తరువాత వారిని వారి మానాన వదిలేసి వీరు తిరిగేవారు. తరువాత కట్నం ఆశించి మరో స్త్రీని పెండ్లి చేసుకునేవారు.[22]

ద్వితీయోపదేశకాండములో ఇయ్యబడిన వాక్య భాగం స్త్రీలకు కొంత న్యాయపర రక్షణను ఇవ్వడానికి ఉద్దేశించినది. చట్టబద్ధమైన ఏర్పాటులో ఈ రెండు విషయాలు విడాకులను దూరంగా ఉంచుతున్నాయి. (1) పరిత్యాగ పత్రములను ఇవ్వాలి. భర్త, భార్యను వీధిలో వదిలివేసినంత మాత్రాన సరిపోదు. దీనికి చట్టబద్ధ పత్రము అవసరము. (2) ఒక వ్యక్తి తన భార్యకు విడాకులు యిచ్చిన తరువాత, ఆమె మరలా చేసుకుంటే, ఆమె ఎన్నటికీ అతడి భార్య కాలేదు.[23] భర్త తన భార్యకు విడాకులు యిచ్చేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించేలా ఈ ఏర్పాటు చేయబడింది.

**యేసు ప్రభువు ఏం చెప్పారు (32 వచనం)**

యేసు ప్రభువు తన మాటలు వింటున్న ప్రజలకు ఇదివరకు ఏం చెప్పారో, ఆ విషయం నుండి తను యిప్పుడు చెబుతున్న మాటలకు వారిని త్రిప్పుతున్నాడు: "నేను మీతో చెప్పునదేమనగా, వ్యభిచార కారణములను బట్టిగాక, తన భార్యను విడనాడు ప్రతివాడును[24] ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు. విడనాడబడిన దానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు" (మత్తయి 5:32). ఆయన చెప్పిన ఈ మాటలు చాలా సంచలనాన్ని కలిగించాయి.

ప్రభువు యిక్కడ చెప్పిన మాటల సారాంశమును అర్థం చేసుకోవాలంటే, మత్తయి 19:3-9లో అదే విషయం గురించి ఆయన చెప్పిన వివరణాత్మక విషయాలను గమనించుదాం.[25] మత్తయి 5వ అధ్యాయంలో ప్రభువు చెప్పిన మాటలకు గల ప్రేరణ ఈ సన్నివేశం నుండినదైయుండవచ్చు.

పరిసయ్యులు యేసును శోధింపవలెనని ఆయన యొద్దకు వచ్చి "ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా?" అని అడిగారు (మత్తయి 19:3). పురుషుడు తన భార్యలో తాను కనుగొన్న "మానభంగ సూచన" బట్టి ఆమెకు విడాకులు ఇయ్యవచ్చుని ద్వితీయోపదేశకాండము 24వ అధ్యాయంలో చూస్తాం (1 వచనం). ఈ "మానభంగ సూచన" లైంగిక ఏదైనా కారణం కావచ్చునని బోధించారు. కాలని రొట్టి దగ్గరనుండి ముదతలు పడిన

చర్మంవరకు, భర్తకు భార్యలో నచ్చని ఏ విషయమైనా ఒక కారణం కావచ్చు. అందుకేనా పరిసయ్యులు, "ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడుట న్యాయమా?" అని యేసు అడిగారు.

దీనికి జవాబుగా, ఆదికాండం 1, 2 అధ్యాయాలలో దేవుడు ఆదిలో ఏర్పాటు చేసిన వివాహపు వ్యవస్థ దగ్గరకు యేసు ప్రభువు వెళ్ళారు (మత్తయి 19:4, 5). "దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరు పరచకూడదన్న" (6 వచనం) మాటలతో యేసు ముగించారు. అందుకు పరిసయ్యులు – "అలాగైతే, పరిత్యాగ పత్రికనిచ్చి ఆమెను విడనాడుమని మోషే ఎందుకు *ఆజ్ఞాపించెనని* వారాయనను అడిగారు" (7 వచనం). పరిత్యాగ పత్రిక యివ్వడం అనేది సమ్మతి మాత్రమే గాని ఆజ్ఞకాదని యేసు బదులిచ్చారు. "మీ హృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడ మోషే *సెలవిచ్చెను,* గాని ఆదినుండి ఆలాగు జరుగలేదు" (8 వచనం; నొక్కి చెప్పిం నాది). తరువాత యేసు తిరిగి మన వాక్య భాగంలోని పదాలకు సమానార్థ మాటలను వాడుతున్నారు (9 వచనం).

ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మత్తయి 5:31, 32 వాక్య భాగానికి తిరిగి వద్దాం. యిక్కడ యివ్వబడిన కారణాన్ని పక్కన పెడితే, "తన భార్యను విడనాడు ప్రతివాడును ఆమెను వ్యభిచారిణిగా చేయుచున్నాడు;[26] విడనాడబడిన దానిని పెండ్లాడువాడు వ్యభిచరించుచున్నాడు" అని యేసు చెప్తున్నారు. ఈ వాక్య భాగం ప్రకారం, విడాకులు తీసుకున్న స్త్రీలు మరలా పెండ్లి చేసుకునేవారు. అప్పటికాలంలో ఏ ఆధారం లేని స్త్రీ తనకు తానుగా తన కాళ్ళమీద నిలబడడం కష్టంగా ఉండేది. ఒకవేళ విడాకులు తీసుకున్న స్త్రీ తిరిగి పెండ్లి చేసుకున్నా, అలాగే ఆమెను వివాహం చేసుకున్న పురుషుడు కూడ వ్యభిచార విషయంలో నేరస్థుడే. ఎందుకు యిలా? ఎందుకంటే, ఒకవేళ పరిత్యాగ పత్రము జారీచేయబడినా గాని, వారింక దేవుని దృష్టిలో భార్య, భర్తలే.

మత్తయి 5వ అధ్యాయంలో విడాకులు తీసుకుని తిరిగి వివాహం చేసుకున్న స్త్రీ గురించి మాత్రమే చెప్పబడింది. మత్తయి 19వ అధ్యాయంలో విడాకులు పొంది తిరిగి వివాహం చేసుకున్న పురుషుని గురించి చెప్పబడింది. ఈ రెండు సన్నివేశాల్లోనూ, యిద్దరూ కూడ వ్యభిచార విషయంలో దోషులే. ఎందుకు? ఎందుకంటే, దేవుని దృష్టిలో వారింకనూ భార్యా భర్తలే. "*దేవుడు* జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని" (19:6; నొక్కి చెప్పింది నాది) యేసు చెప్తున్నారు.

ఇక్కడ యేసు ప్రభువు యిచ్చిన మినహాయింపు గురించి చూద్దాం. విడాకులు తీసుకున్న వ్యక్తి, తిరిగి వివాహం చేసుకుంటే, అతడు లేక ఆమె వ్యభిచార విషయంలో దోషులుగా ఉంటారు. ఈనాటి న్యాయస్థానాలు ఎన్నో మినహాయింపులు యిస్తుండగా, యేసు ప్రభువు ఒక్కటే మినహాయింపునిస్తున్నారు. "వ్యభిచార కారణము బట్టిగాక" NASB వాక్యంలో ఉంది. జారత్వము (unchastity) అను మాట (*porneia*; fornication) అను పదంనుండి వచ్చింది. KJVలో చూడండి. *Porneia* అను మాట "అక్రమ లైంగిక సంబంధమును"[27] సూచిస్తుంది. యిది దీర్ఘ పదం. లైంగిక సంబంధంగా చెప్పబడే ప్రతి అస్పష్ట విషయం పోర్నియాకు చెందినదిగా చెప్పడంలో మనకు ఎటువంటి స్వాతంత్ర్యం లేదు.[28] యిది భౌతిక చర్య.

చెప్పబడిన నియమం యిదే: ఒకవేళ వివాహం ఆయిన వ్యక్తి విడాకులు తీసుకుని, తిరిగి మరో వివాహం చేసుకుంటే, ఆమె లేదా అతడు వ్యభిచారం పట్ల దోషులైయున్నారు. యిక్కడ

చెప్పబడిన మినహాయింపు యిదే. భర్తగాని, భార్యగాని, మరోకరితో అక్రమ సంబంధం కలిగియుండడం.[29]

వివాహ సంబంధంలో ఒక వ్యక్తి తన భార్య గాని, భర్తగాని నమ్మకస్థులైయుండక పోవడంవలన వారినుండి విడాకులు పొందమని దేవుడు ఆజ్ఞాపించాడా? పరిసయ్యులు చేసిన తప్పునే మనము జరిగించి దోషులుగా *మనం* ఉండవచ్చు. విడాకులు గురించి చెప్పబడిన బోధయంతయూ సమ్మతి మాత్రమే. యిది ఆజ్ఞ కాదు. విడాకులు *పొందవచ్చని* ఆయన చెప్పారు గాని విడాకులు *పొందవలసిందేనని* ఆయన చెప్పలేదు. విడాకులువలన కుటుంబంలో చిన్నాభిన్న పరిస్థితులు ఏర్పడుతాయి.[30] విడాకులు పొందడం "ధర్మశాస్త్రమిచ్చిన హక్కు" అని ఒకరు వాదించినా గాని, వివాహ బంధంలోని దాంపత్యమును పునః నిర్మించుకొనుటకు అనేక సత్కారణాలు మనకు కనబడుతాయి. విడాకులను గురించి చెప్పబడే ప్రతి బోధన కూడ క్షమాపణ మరియు సమాధానపడుటను గురించి నిర్మించబడియుండాలి.

ఇదంతయూ చెప్పిన తరువాతే మరో విషయం చెప్పాలనుకుంటున్నాను యిందులోని మినహాయింపు గురించి గాక, యిందులోని సూత్రము మీదనే వాక్యం నొక్కి చెప్పబడింది. వివాహము *శాశ్వతకాలము* నిలిచియుండుటకు నిర్దేశించబడినదిగా మనం అర్థం చేసుకోవాలని యేసు ఆశిస్తున్నారు. వివాహం గురించి దేవునికున్న ఉద్దేశం యిదే – ఒకే పురుషుడు, ఒకే స్త్రీ *శాశ్వత కాలము.*

మత్తయి 5:31, 32లో యేసు ప్రభువు చెప్పిన మాటలు అర్థం చేసుకోలేనంత కష్టమైనవి కావు. కాని అవి వివాదాస్పదమైనవి. దీని గురించి విన్న వెంటనే "దీని గురించి ఏమిటి? దాని సంగతి ఏమిటి?" అంటూ ప్రజలు ప్రశ్నలడుగుతారు. ప్రస్తుతం యిక్కడి అధ్యయనంలో ఎదురయ్యే ప్రతి ప్రశ్నకూ నేను జవాబివ్వ ప్రయత్నం చేయుటలేదు. మత్తయి 19:3–9 వాక్య భాగంను చర్చించినప్పుడు, అందులో సహజంగా తలెత్తే సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం చేశాను. ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు అందులో దొరుకుతాయి. వివాహం గురించిన ప్రతి ప్రశ్నకు నేను జవాబు నివ్వలేనని, ప్రతి చిక్కు ముడిని విప్పలేనని చాలా కాలం క్రిందటనే నేను నేర్చుకున్నాను. యింతకాలంలో, వివాహం, విడాకులు, పునర్వివాహం గురించిన ఎన్నో చిక్కు ముడులను చూసాను. సొలొమోనుకున్నంత మహాజ్ఞానం నాకు ఉన్నాగాని వాటిని పరిష్కరించడం కొంచెం కష్టమే. ఒక కారణమేమంటే నేను సర్వజ్ఞానిని కాదు. సమస్యలు చెప్పేవారి హృదయాల్లో ఏముందో, వారి జీవితాల్లో ఏమి జరిగిందో తెలుసుకోవడం నాకు కష్టమే.

అలా అని నేను ఏమీ చేయకుండా కూర్చోవాలా?[31] లేదు. వాక్య బోధకునిగా, ఆయన మాటలను బోధించడం నా బాధ్యత, మత్తయి 5:31, 32; 19:3–9 వాక్య భాగాలను కూడ బోధించాలి. ఒకవేళ మనం జాగ్రత్తగా లేనట్టయితే, మనం దుష్ట చక్రమణంలో యిరుక్కుపోతాం. మనం ఈ బోధనలను బోధించకపోయినట్టయితే, మన విద్యార్థులు కొందరు విడాకులు కోసం వెళతారు, కొంతమంది మరలా వివాహం కొరకు ప్రయత్నిస్తారు. అప్పుడు వారి మనసులు గాయపడకూడదని, ఈ విషయం గురించి కొద్దిగా బోధించి వదిలివేస్తాము. తత్ఫలితంగా వాక్యానికి వ్యతిరేకంగా మరిన్ని విడాకులు పెరిగిపోయి. ఈ క్రమం యిలా సాగుతూ మనం పతనావస్థలోకి వెళ్ళిపోతాం. చివరకు మన దగ్గరున్న మన యువకులు, దేవుడు వివాహాన్ని శాశ్వత కాలంపాటు ఉండడానికి ఉద్దేశించాడన్న వాక్యాన్ని నేర్చుకోకుండా పోతారు. కాబట్టి

సంఘ నాయకులందరికీ ఒక మనవి చేస్తున్నాను. మత్తయి 5:31, 32; 19:3-9 ప్రకారం వివాహము గురించి దేవుని ప్రణాళికను గురించి మీ సంఘంలో బోధించండి.

వివాహ బంధాన్ని జీవిత కాలంపాటు కొనసాగించుకోవాలనే బోధనతో వారు దేవుని భయం, ప్రేమతో కూడిన క్రైస్తవ గృహమును ఎలా నిర్మించుకోవాలో కూడ బోధించాలి. అలాగే, వైవాహిక సమస్యలున్న దంపతులలో చర్చించి వారి సమ్యలను తీర్చాలి. అలాగే విడాకుల ద్వారా విభిన్నమైన కుటుంబాలను దర్శించి ఆదరించాలి. "ఒకని భారములు ఒకడు భరించి, యిలాగు క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి" (గలతీయులకు 6:2) అని పౌలు వ్రాస్తున్నాడు. అలాగే "ధైర్యము చెడిన వారిని ధైర్య పరచుడి" (1 థెస్సలొనీకయులకు 5:14) అని సూచిస్తున్నాడు.

సంఘ నాయకులు, సంఘంలోని వైవాహిక సమస్యలను తీరుస్తుంటారు. యిటువంటప్పుడు వివాహం గురించిన దేవుని విధానాన్ని వారు మర్చిపోతుంటారు. కొరింథీ సంఘంలో ఒక వ్యక్తి, తన తండ్రి భార్యను ఉంచుకున్నాడు (1 కొరింథీయులకు 5:1).[32] యిందుకు పరిష్కారముగా, సంఘస్థులందరూ అతడ్ని బహిష్కరించవలసిందిగా (3-5, 7, 11 వచనాలు) పౌలు వారిని కోరుకున్నాడు. యిటువంటి పరిష్కారం అన్ని సమయాల్లోనూ పనిచేయదు. యిటువంటి సందర్భాలలో, సంఘ నాయకులు తగిన జ్ఞానం కొరకు ప్రార్థించి (యాకోబు 1:5) వారు చేయగలిగింది చేయాలి. అయితే చివరకు బాధ్యత అంతా ప్రతి ఒక్కరిపై ఉంది. మనము బోధించి ఉపదేశించి, మానసికంగా బలపర్చి, సలహాలిచ్చి, ప్రోత్సహించగలం, కాని ప్రతివారు కూడ దేవుని వాక్యాన్ని తమ జీవితంపై అన్వయించుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంది. రోమీయులకు 14:12లో, "గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి లెక్క అప్పగింపవలెను" అని రోమీయులకు వ్రాసిన పత్రిక తెలియజేస్తుంది.

యేసు వివాహ బంధం జీవిత కాలం పాటు నిలిచి యుండాలని, వాక్యానుసారం కాని విడాకులు వ్యభిచారానికి దారితీస్తాయని స్పష్టంగా తెలియజేస్తున్నారు. ఎదురయ్యే ప్రతి సన్నివేశంలోనూ చట్టబద్ధంగా ఉండాలని ఆయన ఆశించుటలేదు. ప్రాథమిక సూత్రాలను నియమించి, వాటిని మన జీవితాలకు, పలురకాల వైవాహిక సమస్యలకు అన్వయించుకొడానికి వాటిని మనకు యిచ్చాడు. ఎంత గొప్ప బాధ్యత యిది! వీటిని అర్థం చేసుకునేలా, దీని భావం గ్రహించేలా, ఆయన చిత్తాన్ని నెరవేర్చుటకు ధైర్యమును దేవుడు మనకు దయచేయును గాక.

మత్తయి 5:31, 32 వాక్య భాగం పై మన చర్చను వ్యతిరేక భావనతో ముంగించడం నాకిష్టంలేదు. ఏమి అర్థం చేసికొనకుండా, వివాహం, విడకులు, పునర్వివాహం గురించి సమాధానం లభించని ప్రశ్నలతో ఈ అధ్యయనాన్ని ముగించుచున్నామంటే దీని యొక్క పూర్తి అర్థం మనకు అర్థం కాలేదు. విడాకులను ప్రోత్సహించకుండా, వివాహ బంధాన్ని పట్టిష్టపరచడమే ప్రభువు యొక్క ఉద్దేశం. ఒక పురుషుడు, ఒక స్త్రీ జీవిత కాలం పాటు ఉండడమే వివాహ విషయంలో దేవుని ఉద్దేశం. దీన్ని నేను ఈ విధంగా నొక్కి చెప్పాలనుకుంటున్నాను. నేను కుర్చీలో కూర్చుని – *"ఒక పురుషుడు, ఒక స్త్రీ, జీవితకాలం పాటు!"* అని పెద్దగా అరుస్తున్నట్లు ఊహించండి. ఈ సూత్రానికి మనం ఎంతగా కట్టుబడియుంటామో, అంతగా దేవుడు ఘనపరచబడుతుంటాడు, మనలను ఆశీర్వదిస్తుంటాడు.

## ముగింపు

మన పాఠం ఒక చప్పని విషయం పై కేంద్రీకృతం చేయబడింది: అది – వ్యభిచారం, లైంగిక పాపం. దీని విషయంలో, దీనికి దూరంగా ఉండడమే మంచిది. యిందుకు మన వాక్య భాగం రెండు మార్గాలను బోధిస్తుంది. మొదటిది, మోహపు ఆలోచనలు రాకుండా మన హృదయాన్ని కాపాడుకోవడం. రెండవది, మన జీవిత భాగస్వామి పట్ల విశ్వాసతను ప్రదర్శిస్తూ వైవాహిక బంధాన్ని జీవితకాలంపాటు కాపాడుకోవడం.

మనం కేవలము భౌతిక వ్యభిచారం గురించి మాత్రమే గాక, మానసిక వ్యభిచారం మరియు చట్టబద్ధ వ్యభిచారం గురించి జాగ్రత్తగా ఉండాలని యేసు హెచ్చరిస్తున్నారు. ఈ లోకస్థులు వ్యభిచారం గురించి పట్టించుకోరు కాని, దేవుని పిల్లలు దీని విషయమై జాగ్రత్తపడతారు. లైంగిక సంబంధ పాపం దేవుని దృష్టిలో అతి నీచమైందని (1 కొరింథీయులకు 6:18 చూడు) పౌలు తెలియజేస్తున్నాడు. కాని వ్యభిచారంవంటి ఎంత పెద్ద పాపమయినా గాని, మనం పశ్చాత్తాపపడితే ఆయన క్షమించి వేస్తాడు. 1 కొరింథీయులకు 6లో పౌలు "జారులు," "వ్యభిచారులు" (9 వచనం) గురించి మాట్లాడుతూ, "మీలో కొందరు *అట్టివారైయుంటిరి* గాని; ప్రభువైన యేసు క్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపర్చబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి" (11 వచనం; నొక్కి చెప్పింది నాది) అని తెలియజేస్తున్నాడు. మీరు జారత్వము లేదా – మరే యితర పాపముతో పెనుగులాడుతుంటే – మా సహాయం అవసరమైతే మాకు తెలియజేయండి, మేము మీకు సహాయం చేస్తాము.

---

సూచనలు

[1]W. E. Vine, Merrill F. Unger, William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 14. [2]పాత నిబంధనలో ఇవ్వబడిన అనేక నియమములు, పది ఆజ్ఞలను వివరించుటకు యిదివ్వబడినదిగా ఎంతో మంది భావిస్తుంటారు. అలా అయితే, "వ్యభచరింపకూడదు" అన్న ఆజ్ఞలను బలపరుస్తూ ఉన్న తరువాతి నియమములు అనేక రకాలు లైంగిక పాపములను గూర్చి యియ్యబడ్డాయి (నిర్గమకాండము 22:16, 17, 19 చూడు). [3]తన హృదయమందు మోహపు ఆలోచన ద్వారా పాపము చేసినవాడు వ్యభిచరింప వచ్చుననే చెడు ఆలోచనను గురించి చెప్పబడింది. [4]గ్రీకులో "నేను" అనేమాట నొక్కి చెప్పబడింది. 5దేవుడు పక్షపాతి కాడు (అపొస్తలుల కార్యములు 10:34). [6]Samuel Smiles, *Bartlett's Familiar Quotations,* 16th ed., ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 781. [7]E. Stanley Jones, *The Christ of the Mount* (New York: Abingdon Press, 1931), 148. [8]"మోహపు దృష్టిలో చూడడం" అనే గ్రీకు పద అర్థం (Alfred Marchall, *The Interlinear Greek-English New Testament,* 2d ed. [London: Samuel Bagster & Sons, 1958], 12). [9]John R. W. Stott, *The Message of the Sermon on the Mount,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1978), 87. [10]Vine, 384.

[11]మీ ప్రాంతానికి అనుగుణంగా దీన్ని మలుచుకోండి. [12]Vine, 441. [13]"అతను నా కుడి భుజం మనిషి" అని కూడ మీరు అనవచ్చు. [14]Clovis G. Chappell, *The Sermon on the Mount* (Nashville: Abingdon-Cokesbury Press, 1930), 157. [15]శరీరము కుళ్ళిపోతున్న స్థితిని యిది సూచిస్తుంది. నలుపురంగుకు మారుతుంది గాయమున్నంత వరకు అక్కడి శరీర మాంసాన్ని తొలిగిస్తారు. యిందుకు శస్త్రచికిత్స చేస్తారు. [16]Stott, 89. [17]కొలొస్సయులకు 3:5 కూడ "మరణమగు పరిస్థితిని" సూచిస్తుంది (చూడు KJV; NASB). [18]మీ ప్రాంతానికి అనుకూలంగా ఈ వాక్యాన్ని మలుచుకోవచ్చు. [19]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 1 (Wheaton, Ill.: Victor Books, 1989), 24. [20]మునుపటి వచనాల్లోని విషయమే యిక్కడ కూడ కొనసాగించబడింది: (1) 31 వచనంలో సహజంగా ఉండే ఆరంభపు మాటలు లేవు. (2) KJVలో 27నుండి 32 వచనాలు ఒకే పేరాగా కనబడుతున్నాయి. (3) యిక్కడ కూడ వ్యభిచారం గురించే యేసు ప్రభువు బోధనను కొనసాగించారు.

[21]విడనాడబడిన స్త్రీకి ఏ ఆధారం లేదు కాబట్టి ఆమె తిరిగి వివాహం చేసుకోవచ్చుననే భావనను ద్వితీయోపదేశకాండం 24:2లో చూస్తాం. [22]Larry Calvin, *The Power Zone* (Fort Worth, Tex.: Sweet Publishing, 1995), 85. [23]ఇది యిప్పటికే అన్వయిస్తుంది. ఈ నిషేధం పాత నిబంధనలో ఉంది. [24]ఇదే సందర్భంతో భార్య తన భర్తకు విడాకులివ్వడం గురించి మార్కు సువార్తలో పేర్కొనబడింది (మార్కు 10:12). ఈ సూత్రములు పురుషులు మరియు స్త్రీలకు యిద్దరికీ వర్తిస్తుంది. [25]మత్తయి 19:3–9 గురించి విశదంగా అధ్యయనం చేయడం లేదు. కేవలం నేపథ్యం మీ ముందుంచుదామన్న ఉద్దేశంతోనే ప్రస్తావించాను మత్తయి 5:31, 32. [26]మత్తయి 5:31, 32లో భర్త అపరాధాన్ని గురించి పేర్కొనబడింది. భర్తను విడిచిన స్త్రీ, తిరిగి పెళ్ళి చేసుకోవడంవలన వ్యభిచార అపరాధిగా ఉంటే, ఆమె పరిస్థితికి కారణమయిన ఆమె భర్త ఆమె స్థితిని బట్టి అపరాధి అవుతాడు. దేవుని దృష్టిలో యిద్దరూ అపరాధులే. [27]Vine, 252. [28]Stott, 97. [29]మార్కు 10:11, 12 మరియు లూకా 16:18లో ఎటువంటి మినహాయింపు ప్రస్తావన లేదు కాబట్టి విడాకుల కొరకు ఏ కారణం యివ్వబడలేదు. ఒక విషయాన్ని వ్యాఖ్యానించేముందు ఆ విషయం గురించి ప్రతి వచనాన్ని పరిగణలోనికి తీసుకోవాలి. మత్తయి 5:32 మరియు 19:9లో మినహాయింపు ఉంది. [30]దేవుడు విడాకులను ద్వేషిస్తున్నాడనుటకు యిది కూడ ఒక కారణం (మలాకీ 2:16).

[31]విడాకులు సహజం అయిన సమాజంలో యిటువంటివి అన్వయిస్తాయి. మీరుంటున్న సమాజానికి వీటిని అన్వయించండి. [32]ఈ సందర్భంలో ఆ స్త్రీ, ఆ వ్యక్తి యొక్క మారుతల్లి.